19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 22 ఫిబ్రవరి 2025 పేజీలు : 8

### గాయత్రి బ్యాంకు సేవలను

## సద్వినియోగం చేసుకోవాలి

- తెలంగాణలో మొదటి స్థానానికి ఎదిగిన గాయత్రి బ్యాంకు
- గాయత్రి బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** గాయత్రి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గాయత్రి బ్యాంకు. తెలంగాణలో మొదటి స్థానానికి ఎదిగిందని గాయత్రి బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యొక్క 57 వ శాఖను శుక్రవారం బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బ్యాంకు చైర్మన్, డైరెక్టర్లు, పురప్రముఖులు, సహకార అధికారులు, ముఖ్యకార్యనిర్వహణాధికారి పాల్గొని బ్యాంకు యొక్క వివిధ విభాగాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ ముత్యాల లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన గాయత్రి బ్యాంకు నిరంతర కృషితో నేడు మల్టీస్టేట్ బ్యాంకుగా రూ. 3062.50 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణలోని కో-ఆపరేటివ్ బ్యాంకులలో అతి పెద్ద బ్యాంకుగా అవతరించి కో-ఆపరేటివ్ వ్యవస్థలో అగ్రగామిగ పనిచేస్తున్నామని అన్నారు. గొల్లపెల్లి ప్రాంత ప్రజలు బ్యాంకు యొక్క సేవలను వినియోగించుకోని బ్యాంకును ఆదరించాలని కోరారు. సహకార వ్యవస్థలో, కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా పనిచేస్తూ, 24 సంవత్సరాల కాలంలోనే 1741.15 కోట్ల డిపాజిట్లతో, 1321.35 కోట్ల ఋణాలను కలిగి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 56 బ్రాంచీలతో, 7 లక్షల 62 వేల మంది వినియోగదారులను కలిగి అన్ని విధాలుగా మంచి అభివృద్ధిని సాధించామని అన్నారు. బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎఇపిఎస్, యు.పి.ఐ. ఎ.టి.ఎమ్ సర్వీసులు, ఆర్.టి.జి.ఎస్ వంటి టెక్నాలాజికల్ సేవలతో పాటుగా, నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్కు ఏర్పాటుచేశామని, ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పనిచేస్తుందని, ఖాతాదారులకు అవసరమైన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తూన్నామని తెలియజేశారు. అనంతరం బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యం సామాన్య మధ్య తరగతి, వర్తక వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమేనని, ఆన్లైన్ సేవలతో పాటుగా ఎటిఎం, ఏఈపీ ఎస్, యూపీఐ, ఆర్టీజీఎస్/నెఫ్ట్ వంటి అధునాతన సేవలను అందిస్తున్నా మని,గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా ద్వారా 1 లక్ష రూపాయల ప్రమాద భీమా సౌకర్యాన్ని అందిస్తున్నామని, వర్తక, వ్యాపార, ఉద్యోగులకు కావలసిన అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను సత్వరంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఇట్టి సేవలను గొల్లపల్లి నగర వాసులు వినియోగించుకొని బ్యాంకు ను ఆదరించాలని కోరారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరాంతానికి మరో 09 బ్రాంచీలను ప్రారంబించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని తద్వారా మొత్తం 66 బ్రాంచీలకు చేరుకుంటామని అన్నారు. అనంతరం బింగి తిరుపతి ఏజిఎం మాట్లాడుతూ వినియోగదారులు మాపై చూపిస్తున్న ఎనలేని ఆదరాభిమానాల వల్ల బ్యాంకును మరింత అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తామని, నగరవాసులు మరియు పరిసర గ్రామాల ప్రజలు బ్యాంకు యొక్క సేవలను వినియోగించుకొని బ్యాంకును ఆదరించాలని విజ్ఞప్తి

2లో

### స్థానిక ఎన్నికల్లో

## మిమ్ముల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటాం

- బీజేపీ ఒక్కసారైనా తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే మన లక్ష్యం
- బీసీల్లో ముస్లింలను కలిపి బిల్లు పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు
- పెద్దపల్లిలో బీజేపీ పచ్చీస్ ప్రభారీ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 21 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ సర్వే చూసినా బీజేపీ బలపర్చిన అభ్యర్థుల విజయం తథ్యమని చెబుతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా తమ పౌరుషాన్ని, దమ్ము చూపాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే.... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని పునరుద్ఘాటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన్ గార్డెన్స్ లో బీజేపీ పచ్చీస్ ప్రభారీ (25 మిం ఓటర్లకు ఒక ఇంచార్జ్)ల సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, కాశీపేట లింగయ్య, గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలని లక్షలాది మంది కార్యకర్తలు కల కంటున్నారని, ఎంతో మంది ఆ

2లో

## వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు

- సమ్మిళిత అభివృద్ధి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు
- కోట్లాదిమందికి ఊరటనిచ్చే విషయం
- ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 21 :** 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని , దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025- 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో సదస్సుకు పురందరేశ్వరి ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. అంతకు ముందు కరీంనగర్లోని శ్వేతా హోటల్లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ

2లో

### నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

## కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు



రామ కిష్టయ్య సంగన భట్ల

ఒకే సంవత్సరంలో 56వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ధర్మపురి పట్టణంలోని బ్రాహ్మణ సంఘంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోపే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రారంభించామని, గత ప్రభుత్వ హయంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా గాడి తప్పిందని, ఓటమి భయంతోనే నరేందర్ రెడ్డి గారి పైన దుష్ప్రచారం చేయడం జరుగుతుందని, 317 జీవో సడలింపు పై న్యాయ నిపుణులతో సంప్రదిస్తున్నామని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా డిఎస్సీ నిర్వహించి, నియామకాలు చేపట్టడం జరిగిందని, ధర్మపురి సంస్కృతాంధ్ర

2లో

## కుష్ఠువ్యాధి రహిత సమాజం కోసం కృషి చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** కుష్ఠ వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు ప్రతిఒక్కరు కృషి చేయాలని లెప్రసీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని మోతే అర్బన్ హెల్త్ సెంటర్ ను జాన్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్య బృందం సందర్శించివైద్య సిబ్బందికి కుష్ఠ వ్యాధి నివారణకు తగు సలహాలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ కుష్ఠ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఏండీటీ డ్రగ్స్ ద్వారా పూర్తిగా తగ్గించవచ్చున్నారు. అంగవైకల్యం రాకుండా డ్రగ్స్ ద్వారా నివారించవచ్చాన్నారు. కుష్ఠ వ్యాధి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కల్పించాలని జాన్ బాబు వైద్య సిబ్బందికి సూచించారు. ఎల్సీడిసి, స్లాక్ ప్రోగ్రామ్ పై డాక్టర్లు, వైద్య సిబ్బందితో రాష్ట్ర వైద్య బృందం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధిఖారి శ్రీనివాస్, మోతే అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్.రవిశంకర్, రాష్ట్ర బృందం సభ్యులు డీపీఏంఓ లు వెంకటేశ్వరా చారి, వెంకటరమణ,, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రాంరెడ్డి, సురేందర్, మధుకర్,స్టాఫ్ నర్సు రాధ, సృజన్ కుమార్, మాదేషి శిరీష,పద్మ, జ్యోతి, నాగరాణి, ఉజ్వల తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**చేశారు.అనంతరం బ్రాంచి హెడ్ నేరెళ్ళ మునీందర్ మాట్లాడుతూ ఆధార్ నంబరు ద్వారా నగదు బదిలీ పథకం క్రింద వచ్చు సబ్సిడీ బదలా యింపులను, ప్రభుత్వ ఆసరా పెన్షన్ల ను పొందవచ్చని, బంగారు ఆభర ణాలపై ఋణాలను అందజేస్తామని రైతులకు వ్యాపారులకు ఆస్థి తనఖాపై ఋణ సౌకర్యం కల్పిస్తామని, విని యోగదారులు బ్యాంకును ఆదరించి ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలోవ్యాపారులు,సహకార అధికారులు, బ్యాంకు పాలక వర్గ సభ్యులైన ఎమ్. సౌజన్య,ఎ. రాజిరెడ్డి, ఎ.సత్యం, వై. అశోక్, కె. శ్రీనాథ్, బి. విజయ్, జి.గంగాధర్, వి. మాధవి, ఆర్. సతీష్, ఎస్. రవి కుమార్ గార్లు, మరియు ఇతర సభ్యులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో మిమ్ముల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటాం

**మొదటి పేజీ తరువాయి...**కల నెరవేరకుండానే చనిపోయారని చెప్పారు. ఈసారి బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమన్నారు. నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందన్నారు. పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమాల అంజనేయులు వంటి వారిని చంపాలని నక్సలైట్లు పెద్ద పోస్టర్లు కూడా వేశారని గుర్తు చేశారు. అయినా భయపడకుండా నక్సలైట్లకు ఎదురొడ్డి పోరాడి కాషాయ జెండాను రెపరెపలాడించారని చెప్పారు.బీసీలకు రిజర్వేషన్ల పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. "మనకు గోత్రం, జన్మ నామం, జన్మ నక్షత్రం ఉంటుంది. మొల దారం కట్టుకుంటాం. మన సంప్రదాయాలు వేరు.. మరి హిందువుల జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? ఒకవైపు బీసీ జనాభాను తగ్గించి చూపుతున్నారు. ఇంకోవైపు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్ప అందులో 10 శాతం ముస్లింలకే ఇస్తున్నారు.. బీసీలకు ద్రోహం చేస్తుంటే ఎట్లా ఊరుకుంటాం. అందుకే బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బిల్లు పంపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు. వెనక్కు తిరిగి పంపుతాం. ముస్లింలను మినహాయించిన తరువాతే బీసీ బిల్లును ఆమోదిస్తాం.సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**మొదటి పేజీ తరువాయి...** కళాశాలను విప్ లక్ష్మణ్ కుమార్ పట్టు పట్టి తిరిగి పునః ప్రారంభించడం జరిగిందని, నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేం దుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

**విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...**

గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి పాలకులు పట్టించుకోలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 56 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని, ధర్మపురిలో పునః ప్రారంభించడానికి సాధ్యం కాదు అన్న సంస్కృతాంధ్ర కలశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి కొండ సురేఖ సహకారంతో తిరిగి పునః ప్రారంబించడం జరిగిందని, సుమారు 100 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్ ను ధర్మపురికి మంజూరు చేయడం జరిగిందని, బీజేపీ నాయకులు వచ్చి తమ అభ్యర్థిని ఓటు వేయాలని అడిగితే ధర్మపురి మండలం లోని నేరెల్ల లో ఏర్పాటు చేయాలను కున్న నవోదయ విద్యాలయాన్ని బి జె పి ఎంపి వేరే ప్రాంతానికి తీసుకెళ్లాలని చూసారని, మా ప్రాంతం విద్య పరంగా అభివృద్ధి కావడం మీకు ఇష్టం లేదా అని బీజేపీ నాయకులను పట్టభద్రులు ప్రశ్నించాలని, పార్టీ నాయకులు కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలని, పట్టభద్రులు నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు

**మొదటి పేజీ తరువాయి...** ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగు తున్నాయన్నారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయ న్నారు.రక్షణ,విద్య,వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హోం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగిం చిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట ,అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంద న్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు,స్వచ్ఛభార త్ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషిన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరిఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన ( చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లవ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ , జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు , బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు . పప్పు ధాన్యాల ఉత్పత్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం దన్ దాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కష్టం డ్యూటీ మినహాయించడం , ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం , క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావుకోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. కానీ తల పేరుతో ప్రజలను మాయం చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలిగించిందన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డినేటర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలని కొవ్వొత్తులతో నిరసన

**-బేడ బుడగ జంగాల మహిళలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట పిబ్రవరి 21 :** కర్ణాటక రాష్ట్రంలో అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాట వేణు పిలుపుమేరకు బేడ బుడగ జంగాలు గొల్లపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో శుక్రవారం రాత్రి ర్యాలీ నిర్వహించి



నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. 10 రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా, గురుమిట్టల్ మండలం, ఇంద్రనగర్‌లో బేడ బుడగ జంగాల ఇద్దరు మహిళలపై అత్యా చారం చేసిన ఘటన చాలా బాధాకరం. సంచార జాతికి చెందిన బేడ బుడగ జంగాల మహిళలు జీవన ఆధారం కొరకు వెళ్లగా, వారిపై 6గురు కామాంధులు అత్యాచారం చేసి, చెరువులో పడేయడం అమానుషం. దేశంలో రోజు రోజుకు మహిళలపై ఇలాంటి అఘాత్యాలు పెరిగిపోతున్నాయి .మహిళలకు పూర్తిగా రక్షణ కరువవు తుంది. మానవ మృగాలు పెట్రేగిపోతూ చిన్న పిల్లల నుంచి వృద్ధ వయస్సులో ఉన్న మహిళలపై ప్రతీ రోజూ ఏదో ఒక చోట లైంగిక వేధింపులకు పాల్పడటం, అత్యాచారాలు,ఆపై హత్యలు చేయడం వల్ల సభ్య సమాజం తలదించుకుం టుంది. ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఇలాంటి అత్యాచారాలు ఆగకపోవడం బాధాకరమం.కర్ణాటకలో మా బేడ బుడగ జంగాలకు చెందిన ఇద్దరు మహిళలను అత్యాచారం చేసి, హత్య చేసి చెరువులో పడేసిన నిందితులను వెంటనే బహిరంగంగా ఉరి తీయాలి. అప్పుడే ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతంగా కాకుండా ఉంటాయి. అదేవిధంగా అత్యాచారానికి గురైన ఇద్దరు మహిళల కుటుంబాలను ప్రభు త్వం ఆదుకోవాలని, సంచార జాతికి చెందిన బేడ బుడగ జంగాల మహిళల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు , తెలంగాణ రాష్ట్రం బేడ బుడగ జంగం సంఘం జన సంఘం తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో డొక్క రాజేష్, విభూది హను మంతు,ఈభూది రవీందర్.కిష్టయ్య. మైసయ్య. దుర్గయ్య తిరుపతి. బాల కిషన్. సతీష్ వెంకటేష్ నర్సిములు. సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్థుడు అరెస్టు




**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఫిబ్రవరి 21 :** 2023 సంవత్సరము మే నెలలో మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నితీష్ కుమార్ అనునతడు ఉన్నత చదువుల కొరకు లండన్ లోని యూనివర్సిటీలో సీటు గురించి ప్రయత్నం చేయుచుండగా టెలిగ్రామ్ యాప్ సెల్ ఫోన్ లో లండన్ లో ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా షణ్ముఖ కృష్ణ యాదవ్ అను వ్యక్తి తనది తిరుపతి నివాసం అని ఫోన్లో పరిచయం చేసుకొని నితీష్ కుమార్ తో ఏర్పడకుండా తాను లండన్ లో చదివి, ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మాయమాటలతో నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి నువ్వు ఇక్కడికి వచ్చి ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఎక్కువ ఖర్చు అవుతుందని నేను నా యొక్క బ్యాంక్ అకౌంట్ తిరుపతిలో ఉన్నదని (బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్) అని వ్రాసి ఉన్న బ్యాంకు పాస్ బుక్ వాట్సప్ లో పెట్టి అట్టి దాంట్లో నీవు డబ్బులు వేస్తే, ఇక్కడికి వచ్చిన తర్వాత నేను లండన్ కరెన్సీ తో యూనివర్సిటీ డబ్బులు కడతానని చెప్పగా మరియు కృష్ణా యాదవ్ యొక్క పాస్ పోర్ట్ కూడా వాట్సాప్ లో పెట్టగా, నితీష్ కుమార్ నమ్మి తన తల్లిదండ్రులకు చెప్పి, డబ్బులు అప్పు తీసుకొని వచ్చి కృష్ణ యాదవ్ యొక్క తిరుపతి లో ఉన్న బ్యాంక్ ఎకౌంటు కి ముత్యంపేట గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు నుండి నితీష్ కుమార్ తల్లి మామిడాల లత తన అకౌంట్లో నుండి 5,75,000/- ఐదు లక్షల డెబ్బై అయిదు వేల రూపాయలు ఒకసారి, నితీష్ కుమార్ అకౌంట్ నుండి 25,000/- ఒకసారి ఇలా మొత్తం 6,00,000/- ఆరు లక్ష రూపాయలు పంపించినారు. తర్వాత నితీష్ కుమార్ లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్ ని నాకు సీట్ కు డబ్బులు కట్టినట్లు రసీదు పంపుతానని చెప్పావు ఇంతవరకు పంపలేదు అని అడగగా, అతడు పంపుతానని కొన్ని రోజులు చెప్పి, తర్వాత సెల్ ఫోన్ ఆఫ్ చేసినాడు. ఎన్నిసార్లు ప్రయత్నించినా మాట్లాడనందున మోసం చేసినట్లు గ్రహించి మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు అప్పటి ఎస్ ఐ 27-05-2023 రోజున కేసు నమోదు చేసి కృష్ణ యాదవ్ పై కోర్టు నుండి పర్మిషన్ తీసుకుని జిల్లా ఎస్పీ ద్వారా ఎల్ ఓ సి పంపించినారు. తర్వాత కొద్ది రోజులకు నితీష్ కుమార్ తల్లిదండ్రులు డబ్బులు జమ చేసి ఇవ్వగా లండన్ వెళ్లిపోయి చదువుకుంటూ, అక్కడ కూడా కృష్ణ యాదవ్ గురించి వెతకగా ఎక్కడ దొరకలేదు. నిన్న తేదీ 20-02-2025 రోజు ఉదయం కృష్ణ యాదవ్ లండన్ నుండి ఫ్లైట్లో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి రాగా ఎయిర్ పోర్ట్ లో కృష్ణ యాదవ్ ని గుర్తించి పట్టుకొని ఇమిగ్రేషన్ డిపార్ట్మెంట్ వారు సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లి కి తెలుపగా, సీఐ వెంటనే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ కి మల్లాపూర్ ఎస్సై రాజుని పంపగా సాయంత్రం నాలుగు గంటలకు ఎయిర్ పోర్ట్ లో ఇమిగ్రేషన్ వారి అనుమతితో కృష్ణ యాదవ్ ని అదుపులోనికి తీసుకొని మెట్ పల్లి కి రాగా సీఐ అతనిని పూర్తిగా విచారించగా, తాను ఆరు లక్షల రూపాయలు నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి తన అకౌంట్లో డబ్బులు వేయించుకొని అట్టి డబ్బులు మా తండ్రిగారైన జయరామయ్య ద్వారా నేను లండన్ కు తెప్పించుకొని వాడుకున్నాను. మా తండ్రి కూడా ఇట్టి నేరంలో సహకరించినాడని తన నేరమును ఒప్పుకొనగా అతనిని వివిధ సెక్షన్ల ప్రకారం శిక్షించాలని కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుతున్నాము. ఇట్టి సమావేశంలో సీఐ నిరంజన్ రెడ్డితో పాటు ఎస్సై రాజులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఇకనుండి ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడి అమాయకులను మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ లు చేసి ఏదైనా మోసపూరిత విషయాలు చెప్పి నమ్మించినట్లయితే ప్రజలు గమనించి ఎవరికీ ఓ పి టి ఓ లు గాని చెప్పకూడదని, ఏ అనుమానం ఉన్న వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ నిరంజన్ రెడ్డి ప్రజలకు సూచించాడు.

# పెన్షనర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఫిబ్రవరి 21 :** ఆంగ్ల మోజులో పడి మాతృభాష అయిన తెలుగును మరచిపోవద్దని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా తమ సర్వీసులో తెలుగు భాష లోనే కార్యాలయ ఫైళ్లు రాసిన పెన్షనర్లను హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా సన్మానించారు. ప్రభుత్వ వ్యవహారాలన్నీ ప్రజల భాష తెలుగులోనే నిర్వహించాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,కోశాధికారి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ,నారాయణ,దేవేందర్ రావు, చిట్ల గంగాధర్,పబ్బా శివానందం,మధుసూదన్ రావు,సూర్యనారాయణ రాజు,వి.ప్రభాకర్ రావు,కండ్లే గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జూడో సంఘంలో జిల్లా వాసులకు చోటు

**-ఉపాధ్యాక్షులుగా బాధినేని రాజేందర్ ,**

**కార్యవర్గ సభ్యుడిగా మర్రిపెల్లి శ్రీనివాస్**





**చురకలు విలేకరి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్‌లోని హోటల్ మైత్రిలో తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యాక్షులుగా జగిత్యాల జిల్లా జూడో సంఘం అధ్యక్షులు భాదినేని రాజేందర్, కార్యవర్గ సభ్యుడిగా జగిత్యాల జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి మర్రిపెల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్. పరమేశ్వర్ ప్రకటించారు. ఈ సందర్భంగా రాజేందర్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర జూడో సంఘం బాద్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో జగిత్యాలలో జూడో క్రీడ అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా వేదికగా పలు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి జూడో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వీరిని తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండ రాజ్ కుమార్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జగిత్యాల జిల్లా డీవైఎస్ఓ రవి కుమార్ , స్కూల్ గేమ్స్ కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్ , ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు నందెల్లి మహిపాల్, తుమ్మల రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మద్ కరీం, సీహెచ్ సంపత్ రావు, జగిత్యాల జిల్లా పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వ ప్రసాద్, అశోక్,సీనియర్ పి డి లు, పి ఈ టి లు,తదితరులు అభినందించారు.

# విద్యార్థులు గమ్యాన్ని ఏర్పార్చుకోవాలి : అదనపు కలెక్టర్ లత

**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 21 :** విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు కోసం ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని దాన్ని కొరకు ఎన్ని అడ్డంకులు అయినా ఎదురుకొని ముందుకు సాగాలని, తల్లిదండ్రుల కలలను సహకారం చేస్తూ రాబోయే పరీక్షలకు సంసిద్ధం కావాలని, ఎన్ని అడ్డంకులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లత పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మరియు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ జగిత్యాల నందు చేపట్టిన నేను ,నా గమ్యం, నా ప్రయాణం అనే ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాబోయే పరీక్షలకి చెడు ఆలోచనలకు తావివ్వకుండా పరీక్షలను ఏ విధంగా ఎదుర్కోవాలి మరియు ఒక గమ్యాన్ని ఏర్పరచుకొని చేదించి వారి యొక్క ఉన్నత శిఖరాలను ఏ విధంగా అధిరోహించాలి అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో బాలురులతో పాటు బాలికలు కూడా అన్ని రంగాలలో వారి కంటే ముందున్నారని ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని సాధించే దిశగా వెళ్లాలని పేర్కొన్నారు. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో సామాజిక పరిస్థితుల్లో ప్రభావాల వలన విద్యార్థులు దానికి ఆకర్షింపులకు గురై వారి యొక్క లక్ష్యాన్ని చేదించలేకపోతున్నారని, వాటన్నిటికీ దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు




ఈరోజు ఇంటర్ మరియు డిగ్రి పిల్లలకు ప్రేరణ కల్పించడం కొరకు నేను నా గమ్యం నా ప్రయాణం అనే ఒక రోజు అవగాహన కార్యక్రమానికి వక్తలను ఆహ్వానించి వారిచే మోటివేషన్ క్లాసులను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి బోనగిరి నరేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజకుమార్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, జిల్లా విద్యాధికారి రాములు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరీష్, కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీలత మరియు వక్తలు రాజేందర్ మరియు శృతి, డిసిపియు సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు మరియు విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 21 :**

ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాలను రామాలయం గుట్టని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. గుట్ట ప్రాంతాల్లోని సర్వేనెంబర్ 735,544 లో 125.23 ఎకరాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గుట్ట వెనకాల గృహాలు



నిర్మించుకొని ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల నిర్మాణం చేసుకున్న గృహాలను గుర్తించి వాటిని వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గొల్లపల్లి మండల అబ్బాపూర్ గ్రామంలో నర్సరీ ఆయిల్ ఫామ్ తోటను అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ఉపయోగాలను కలెక్టర్ అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘు వరుణ్, ఎమ్మార్వో, హార్టికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీ విద్యార్థులను గాలికి వదిలి కోచింగ్ సెంటర్స్‌కు అమ్ముడు పోయాడు

**-ప్రసన్న హరికృష్ణ పెద్ద బడి దొంగ**

**-కళాశాలకు ఎగనామం పెట్టి పుస్తకాలు రాసి కోట్లకు గడించిన హరికృష్ణ**

**-బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్ విమర్శ**



**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 21 :** పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న ప్రసన్న హరికృష్ణ ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తాను చదవు చెప్పాల్సిన కాలేజీ విద్యార్థులను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయాడని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు.జగిత్యాలలో దేవిశ్రీ గార్డెన్స్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తున్నాడనీ చెబుతూ ఆయన బిజెపి పార్టీ కనుసన్నలలో పనిచేస్తున్నాడనీ ఆరోపించారు.బిజెపికి హరికృష్ణ మధ్య జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని హరిప్రసాద్ చెప్పారు.ప్రసన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపాదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని మండిపడ్డారు. హరికృష్ణ ను నమ్మడానికి బిసిలు అమాయకులు కారని అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదనీ కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవనీ పేర్కొన్నారు.పేద విద్యార్థుల కోసం హరికృష్ణ చేసిందేమీ లేదన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీకి నాకు ఓట్లు వెయ్యాలనీ, టీచర్ ఎమ్మెల్సీకి బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారనీ విమర్శించారు. ప్రశన్న హరికృష్ణ ఒక బడి దొంగ తను చదువు చేసిన బడిలో ఎంతోమంది విద్యార్థుల ఉన్నతమైన స్థానంలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. నేను కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలన్నారు.ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నాననీ అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజ పడుగు హరిప్రసాద్ కోరారు.ఈ సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్, పూసాల రణదీర్ రారోజుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్‌ను గెలిపించాలి




**చురకలు విలేఖరి,జగిత్యాల, ఫిబ్రవరి, 21 :** శుక్రవారం రోజున ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ టిపిటిఎఫ్ టీచర్లఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ గెలుపు కోసం జగిత్యాల లో ఎస్‌విఎల్‌ఆర్ గార్డెన్‌లో భారీసంఖ్య లో మద్దతుదారులతో సమావేశం జరిగింది.కరీంనగర్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ సమానమైన నాణ్యమైన శాస్త్రీయమైన విద్య అందేలా ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు పోరాడుతానని అన్నారు విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్లో 20% నిధులు కేటాయించేలా ఉద్యమిస్తానన్నారు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చట్టసభలలో ప్రశ్నించే గొంతుకగా ఉంటానన్నారు విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థ రద్దు కోసం కేజీబీవీ టీచర్ల రెగ్యులరైజేషన్ కోసం గురుకుల మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఏ రాజకీయ పార్టీ కండువా కప్పుకోకుండా విద్యారంగం ఉపాధ్యాయుల యజెండాగా పని చేస్తానని ఉపాధ్యాయులు మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు.టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ , ఎస్ సి ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండల వెంకట్ లు మాట్లాడుతూ విద్యా వ్యాపారం చేస్తూ కార్పొరేట్ శక్తిగా ఎదిగినటువంటి వ్యాపారులను ఉపాధ్యాయులు తిరస్కరించి, ఉపాధ్యాయులకు,సామాన్య ప్రజానీకానికి అనుబంధంగా పనిచేస్తూ ఉద్యమాలలో కొనసాగుతున్న ఉద్యమకారుడైన వై అశోక్ కుమార్ ఉపాధ్యాయులు బీసీ ప్రతినిధిగా ఓటు వేసే గెలిపించాల్సినటువంటి సామాజిక అవసరాన్ని గుర్తించాలని కోరారు. గతంలో కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీలుగా గెలిచినవారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి ఉపాధ్యాయులకు మోసం చేస్తున్నారన్నారు ఈ నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాలు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు విద్య వ్యాపారులకు టికెట్లు ఇచ్చి డబ్బుతో ఓట్లు కొందామని వస్తున్నారని ఉపాధ్యాయులు వారికి ఈసారి బుద్ధి చెప్పాలన్నారు కరీంనగర్ నియోజకవర్గంలో వై అశోక్ కుమార్ గారి గెలుపు విద్యార్థిలకు ఉపాధ్యాయులకు విద్యారంగానికి అనివార్యత అని తెలిపారు.టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ విద్యారంగం మీద,ఉపాధ్యాయుల సమస్యల మీద అవగాహన ఉన్న వ్యక్తులను చట్టసభలకు పంపాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.నల్గొండ నియోజకవర్గంలో గత ఆరేండ్లుగా టీచర్ల, విద్యారంగ సమస్యల మీద పోరాడానని, నల్గొండలో మరొక మారు నేను గెలుస్తున్నానని నాకు తోడుగా గత 30 ఏళ్లుగా నిజాయితీగా నీతిగా ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై పోరాడిన వై అశోక్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు అశోకుని గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సీనియర్ ఉపాధ్యాయ నాయకులు సూద రాజేందర్, కిషన్ రావు,గుంటి ఎల్లయ్య సోదర సంఘాల బాధ్యులు అంబటి భూమేశ్వర్ శ్యాంసుందర్,రామిరెడ్డి, నరేందర్, శంకర్ బాబు,జి జగపతిరావు, రాష్ట్ర కార్యదర్శి బోగ రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ రఘుపతి యాదవ్ జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొక్కుల రామచంద్రం, ఎడ్ల గోవర్ధన్, జిల్లా నాయకులు గండి రాజయ్య,రాచమల్ల మహేష్, గొల్లపల్లి సత్యనారాయణ, పి శ్రీనివాస్ జె మనోహర్ వేముల సుధాకర్, డి అశోక్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో లేని ఇసుక

**-బిజెపి మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ప్రజలు సామాన్యులు గృహ నిర్మాణానికి సంబంధించి ఇసుక అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు ప్రభుత్వం అధికారులు లేనిపోని ఆంక్షలు విధిస్తూ ఇసుకను అందని ద్రాక్షల మార్చేస్తున్న ఈ ప్రభుత్వం మరియు అధికారులు నిర్ణయాలతో ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి నిర్ణయాలు మార్చుకుంటూ ఎప్పటిలాగే యధావిధిగా ఎక్కడి ఇసుక రిచులు అక్కడనే ఉండాలని ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షుడు తెలిపారు అలా చేసినట్లయితే ప్రజలకు ఇసుక తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయి లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



హెచ్చరించారు.

# ఫారెస్ట్ బీట్ అధికారి బాగోతం

**-ఎలాంటి పర్మిషన్ లేకుండా హరితహారం మొక్కలు నరికించిన వైనం**



**చురకలు విలేకరి, వెల్గటూర్, ఫిబ్రవరి 21:** పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వాలు చెప్తుంటే..ప్రభుత్వ అధికారులు మాత్రం చెట్లను విచక్షణారహితంగా కొట్టివేస్తున్నారు. మండల కేంద్రంలో రాష్ట్ర రహదారిపై ఓ పెద్ద వేప చెట్టును ఎలాంటి పర్మిషన్ లేకుండా కొట్టి వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిలో హరితహారంలో భాగంగా నాటిన పెద్ద వృక్షాన్ని(వేప చెట్టు)ను ఏపుగా పెరిగి పెద్దవి కావడంతో..ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ (ఎఫ్ బి ఓ) మండల పరిషత్ అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వేప చెట్టును విచక్షణారహితంగా రంపంతో కోసి తొలగించారు. ఈ రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు సేద తీరడానికి ఎంతో ఉపయోగపడుతుందని అలాంటి వేప చెట్లను నరికి వేయడంపై ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీఓ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా..చెట్లను తొలగించడం నేరమేనని, ఫారెస్ట్ బీట్ అధికారి తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపారు.గతంలో కూడా ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఫ్లెక్సీ ఏర్పాటు చేయడానికి హరితహారం మొక్కలను నరికి వేసి పెద్ద ఫ్రేమ్ ఏర్పాటు చేసుకున్నారు..దానిపైన కూడా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..రోడ్డు వెంట ఉన్న హరితహారం మొక్కలను పొరపాటున గొర్రెలు, మేకలు,తింటేనే రూ.5 వేల వరకు జరిమానా వేసే అధికారులు..ఆ నోట.. ఈ నోటా పత్రికా విలేకరులకు విషయం తెలిసిందని ఇంత పెద్ద వృక్షాన్ని కొట్టివేసిన గుత్తేదారుకు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రూ.13 వేల జరిమానా విధించినట్లు సమాచారం.

# లారీ డ్రైవర్‌కు 18 నెలల జైలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఫిబ్రవరి 21 :** జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన గటికె కృష్ణమూర్తి అనే వ్యక్తి పని నిమిత్తం రాయపట్నం నుండి ధర్మపురికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటలకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో రామయ్య పల్లె బస్ స్టేజ్ వద్ద వెనుక నుండి లారీ అతివేగంగా వచ్చి వెనుక నుండి కృష్ణమూర్తి ద్విచక్ర వాహన ఢీకొట్టగా కృష్ణమూర్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదం సంభవించినదని తెలిసిన కూడా లారీ డ్రైవర్ జగిరి మల్లేశ్ వాహనం తో అగాకుండా వెళ్ళగా దీన్ని గమనించిన స్థానికులు లారీని వెంబడించి రాయపట్నం దగ్గర ఆపి పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం గురించి గటికె కృష్ణమూర్తి బార్య అనురాధ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన ధర్మపురి జెయంఎఫ్ సి జడ్జి శ్యామ్ ప్రసాద్ నిందితుడైన మల్లేష్ కు 18 నెలల జైలు శిక్ష, 5500 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీపీ రాజేశ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, కోర్ట్ కానిస్టేబుల్ రాములను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# పుస్తె మట్టెలు అందజేత



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 21:** మెట్ పల్లి మండలంలోని కొండ్రికర్ల గ్రామనికి చెందిన నిరుపేద యువతికి శుక్రవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో వివాహానికి కావాల్సిన పుస్తె-మట్టెలు, పెళ్లికి కావాల్సిన నిత్యావసర వస్తువులను అందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్, శోభన్ రెడ్డి, నవీన్, నరేష్,మనోజ్,రాజేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందించిన వి.ఎస్.ఎస్.ఎస్.

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :**

చిన్నారులకు బ్యాగుల ను సురభి సంస్థ అధ్యక్షుడు సురభి శ్రీధర్ అందజేశారు.గోదావరిఖని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని,10 డివిజన్ రాంనగర్ లో నివాసం ఉంటున్న తిరుపతి కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు, ఆ పిల్లలు చదువుకునే పుస్తకాలు తీసుకెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో, కృష్ణ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి



శ్రీధర్ ను సంప్రదించగా, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, మంచిర్యాల జిల్లా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు వేముల రమేష్ సహకారంతో ఇద్దరు పిల్లలకు స్కూల్ బ్యాగ్ లను, చిన్నారి సహస్ర చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు. గోదావరి ఖని రాంనగర్ ప్రాంతానికి చెందిన తిరుపతి కృష్ణ కొద్ది కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగు తుందని. తమ పిల్లలు చదువుకునే పుస్తకాలను తీసుకువెళ్లడానికి స్కూల్ బ్యాగ్ లేకపోవడంతో తమ సంస్థకు తెలపడం జరిగిందని తెలిపారు. తమ సంస్థ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రమేష్ సహకారంతో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ముందు ముందు ఆ కుటుంబానికి అండగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు ఉల్లంగుల రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్, హెల్పర్ సమయపాలన పాటించాలి

**-పిల్లలను శ్రద్ధతో చూసుకోవాలి**

**-సిడిపిఓ ఉమారాణి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పెట పిబ్రవరి 21 :** అంగన్వాడి టీచర్ అంగన్వాడి హెల్పర్ సమయపాలన పాటించాలి.పిల్లలను శ్రద్ధతో చూసుకోవాలని సిడిపిఓ ఉమారాణి అన్నారు.శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి మండలంలోని అంగన్వాడి ఆయాలతో



సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ ఉమారాణి మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడి ఆయాలు వంట చేసేటప్పుడు శుభ్రతను పాటించాలని అంగన్వాడి టీచర్ అంగన్వాడి హెల్పర్ ఇద్దరు కూడా సఖ్యతతో ఉండి పిల్లల యందు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్



అంగన్వాడి హెల్పర్ ప్రమేషన్, నియామకం, ట్రాన్స్ఫర్ పొందడానికి కావలసిన నియమ నిబంధన గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట్, గొల్లపల్లి, వీర్నపల్లి సెక్టార్ లలోని అంగన్వాడీ ఆయాలు సూపర్ వైజర్ లు గుమ్మడి కళావతి ఎన్ . సంతోషి లు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత భారత్ కోసం అందరం పాటుపడదాం

**-సింగరేణి సి&ఎండి బలరాం నాయక్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** కాలుష్య రహిత భారత్ కోసం కీలక ఖనిజాల ఉత్పత్తి అత్య వసరం కీలక ఖనిజాల లో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం అని సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ అన్నారు.జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని,ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ లో శు క్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార




రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామ న్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం,



తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసం మని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపదుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో–ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జే టోని గారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఓట్కూరి నరేందర్ రెడ్డి గారి పక్షాన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు (1) వేయాలని గ్రాడ్యుయేట్స్ ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యమంలో ప్రవీణ్ తో పాటు లింగాల భూపతి,మచ్చశ్రీనివాస్,రాపెల్లి ఆనందం,సుద్దాల శ్రీనివాస్,పెద్దూరి తిరుపతి,సుద్దాల కరుణాకర్,బండి పరుశురాం, ఏగుర్ల ప్రశాంత్,ఎగుర్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో చిక్కుకొని మహిళ మృతి



**చురకలు విలేకరి,ముస్తాబాద్,ఫిబ్రవరి 21 :** చెత్త అంటుపెడుతూ ఓ మహిళ మంటల్లో చిక్కుకొని మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం చిన్ని అంజవ్వ(50) చెత్తను కాల్చివేస్తుండగా, మంటల్లో చిక్కుకొని మృతి చెందింది. మృతురాలికి భర్త బాల్ రెడ్డి, ఇద్దరు కూతుళ్ళు భాగ్య, భవానిలు ఉన్నారు.

# విద్యా శాఖ చైర్మన్‌ని కలిసిన మిడ్డే మిల్స్ కార్మికులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** మిడ్ డే మిల్స్ కార్మికుల సమస్యల పైన విద్య శాఖ చైర్మన్ ఆకునూరి మురళిని కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం కలిసి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పైన మెమోరాండం అందజేశారు.ఈ సమస్యలను చైర్మన్ ఆకూనూరి మురళి సానుకూలంగా స్పందించారు తొందరలోనే మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యల పరిష్కారం అయితదని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షురాలు ప్రేమ పావని రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డి కమలా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరు చక్రపాణి కలిసి వినతి పత్రం అందజేశారు కోడిగుడ్లు రాగి జావా అందించలేమని నిత్యవసర సరుకులు ప్రభుత్వం పంపిణీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పదివేల రూపాయల జీతాన్ని ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయలేదు వెంటనే అమలు చేయాలని వారు కోరారు.

# మేమేమో దేవుని కొడుకులం కాదుకాదా,,,,,, పోలీసులమంటే,,,,,

**-యువత బాగుపడితేనే దేశం బాగుపడుతది**
**-కమ్యూనిటీ మీటింగులో హెడ్ కానిస్టేబుల్ పాషాబాయి**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 21 :** అంతా కోమట్లే నేను తినాంటే నేను తినా ,,,, గంజాయి తాగుతున్నారు సార్,,,,,,సార్ గంజాయి తాగుతున్నారు సార్,,,,,,మరి ఎవరు తాగుతున్నార్రా అంటే నాకు తెలువ దంటే ,,,, నాకు తెలువదు సార్,,,, గంజాయి తాగుతున్నారు సార్,,,, మేమేమో దేవుని కొడుకులం కాదుకాదా,,,,,,పోలీసులమంటే దేవుని కొడుకులమా అని హెడ్ కానిస్టేబుల్ పాషా బాయి ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్‌లోని శ్రీ శిరిడి సాయిబాబా కమాన్ వద్ద వీర్నపల్లి ఆటో స్టాండ్ వద్ద గుమి గూడి ఉన్న జనాన్ని ఉద్దేశించి ఎస్పై రమాకాంత్ ఆదేశాల మేరకు శు క్రవారం కమ్యూనిటీ మీటింగులో ఆయన మాట్లాడారు.గంజాయి తాగుతు న్నారు సార్,,,,,గంజాయి తాగుతు న్నారు,,,సార్ గిద్ద చెరువు కట్ట దగ్గర తాగుతున్నారు సార్,,,, అక్కడ తాగుతు న్నారు సార్ ఇక్కడ తాగుతున్నారు సార్,,, అని చెప్పుడే తప్పా,,,,పక్కా సమాచారం ఇచ్చేవాళ్లు లేరని పక్కా సమాచారము పోలీసులకు ఇవ్వాలని అట్టి వ్యక్తుల పేర్లను గోప్యాంగా ఉంచుతామన్నారు.యువత ఈ విధంగా చెడిపోతే దేశం చెడిపోతుందన్నారు. యువత కరెక్టుగా ఉంటే దేశం బాగుపడుతది అని అన్నారు.మీరు సెల్లులను వాడేటప్పుడు లాక్ సిస్టన్ని ఉపయోగించుకోవాల న్నారు. పిల్లలకు 20, 30 వేల రూపాయల విలువైన ఫోన్లు కొని ఇవ్వవద్దన్నారు, వాడు ఏమేమి పని చేస్తున్నాడు చూడాలన్నారు, భయటకు వెళ్ళినప్పుడు లాక్ చేసు కొమ్మని చెప్పండి ఇంటికి వచ్చిన తరువాత లాక్ తియ్యి మని చెప్పి చూడండి అన్నారు, వెయ్యి రూపాయల డబ్బా ఫోన్ కొనిస్తానని చెప్పాలి 1000 రూపాయల డబ్బా పోనే వారికి కొని ఇవ్వాలన్నారు.డబ్బా ఫోను కొనిస్తే వాడు వినడం లేదని ఒకాయన ఎదురు ప్రశ్నించగా అవన్నీ నాకు చెప్పొద్దని హెడ్ కానిస్టేబుల్ పాషా బాయ్ బదులిచ్చారు.దాని తోనే యువత చెడిపోతుందన్నారు.అమ్మ చూస్తది, నేను చూస్తా అన్న చూస్తడు అని భయం చెప్పండి ,,,,,, చూసే అదికారం మీకు ఇందా లేదా అని వారి బాధ్యతలను ఆయన గుర్తు చేశారు. రాత్రి 9 గంటల తర్వాత యువత బయటకి వెళ్ళేదు వెళ్ళేనోడు చెడిపోయినట్టెన్నారు. ఒకవేళ పోతే ఎక్కడికి వెళతున్నాడో అక్కడి అడ్రస్ తెలుసోకోని అక్కడికి వచ్చి నేను చూస్తాను అని భయం చెప్పాలి అని ఆయన తెలిపారు. అర్థమైందా ఒకే అంటూ కమ్యూనిటీ మీటింగులో ఉన్న జనానికి థాంక్యూ చెప్పి వెళ్ళారు.ఈ కమ్యూనిటీ మీటింగ్లో పోలీస్ కానిస్టేబుల్ కమలేష్ ప్రశాంత్ సాయి విహార్ పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు నిర్దేషించుకోవాలి

**-ఆర్జీ 2 జిఎం బి .వెంకటయ్య.**
**ఏరియా జనరల్ మేనేజర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే నిర్దేశించుకోవాలి అని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు.ఆర్జీ2 ఏరియా బొగ్గు ఉత్పాదకతపై ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒసిపి-త్రీ మరియు వకీల్ పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై యంత్రాల పని తీరు, విడి భాగాలు, పని స్థలాలు తదితర విషయాలు చర్చిం చారు.చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని అందుకు తగ్గ ప్రణా ళికలు సిద్ధం చేయాలని, యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సంధించాలని ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఏరి యా అధికారులకు దిశా నిర్దేశం చేశా రు.ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, వకీల్ పల్లి గని ప్రాజెక్టు అధికారి ఏ.నెహ్రూ, ఓసిపి-3 ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం (ఐఇ) మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, డీజిఎం స్టోర్స్ సుజన్ మెహ్రా, ఓసిపి 3 సర్వింగ రావ్, సర్వే అధికారి ఎస్ఇ పవర్ సిస్టమ్ నర్సింహులు, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, వకీల్ పల్లి గని మేనేజర్ రవికిరణ్అన్నీ విభాగాల ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**







**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 21 :** పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శు క్రవారం పదవ తరగతి పరీక్షలపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపరింటెండెంట్లు ప్రతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని, అక్కడ అన్ని వసతులను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి గదిలో ఫ్యాన్లు, లైట్లు ఉండేలా చూడాలని, మరుగు దొడ్లు వినియోగంలో ఉండాలని అన్నారు. విద్యార్థులందరికీ తాగునీరు వసతి కల్పించాలని తెలిపారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పరీక్షకు ముందు ప్రతి విద్యార్థికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని సూచించారు.గుర్తింపు పొందిన వారు మినహా పరీక్ష కేంద్రంలోకి ఎవరినీ అనుమతించరాదని ఆదేశించారు. ఇన్విజిలేటర్లు గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు కూర్చోవడానికి మంచి ఫర్నిచర్ వాడాలని, మాల్ ప్రాక్టీస్ కి అవకాశం ఇవ్వరాదని తెలిపారు. దివ్యాంగులు పరీక్ష రాసేందుకు సౌకర్యవంతమైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని అన్నారు. వీలైన చోట్ల ఎంట్రీ, ఎగ్జిట్ ఒకే గేటు నుంచి ఉండేలా చూడాలని అన్నారు. నిబంధనలు అనుసరించి 10వ తరగతి పరీక్షలు సాఫీగా సాగేలా చూడాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ముస్లిం సోదరుల బైక్ ర్యాలీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** వక్ఫ్ సవరణ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ యునైటెడ్ ముస్లిం ఫోరం, పెద్దపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జామా మస్జిద్ నుండి ప్రారంభమై జండా చౌరస్తా, కమాన్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించి, అనతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఫోరం ముస్లిం ప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తు న్నారని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ర్యాలీలో పెద్దపల్లి పట్టణ ముస్లిం యునైటెడ్ ఫోరం సభ్యులు, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రోడ్ ఎక్కిన రైతన్న



**చురకలు విలేకరి,ముస్తాబాద్,ఫిబ్రవరి 21 :** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ముస్తాబాద్, పోతుగల్, గన్నెవారి పల్లె రైతులతో ఇరిగేషన్ అధికారి డిఈ ఏ ఈ సమావేశమై పెద్ద చెరువు నుండి 18వ కాలువ ద్వారా నీళ్లు విడుదల కొరకు ముస్తాబాద్ రైతులతో మాట్లాడగా ముస్తాబాద్ రైతులు చెరువు నుండి వాగులోకి నీరు విడుదల చేసే ప్రసక్తే లేదని అధికారులతో తేల్చి చెప్పగా అక్కడ ఉన్న పోతుగల్ గన్నెవారి పల్లె రైతులు తెలంగాణ తల్లి ప్రధాన చౌరస్తా సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారిపై రెండు గంటల పాటుగా ధర్నా చేపట్టారు. సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై గణేష్,తాసిల్దార్ సురేష్ విచ్చేసి రైతులకు నచ్చచెప్పిన వినలేదు. తమ పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదనతో తాసిల్దార్ సురేష్ కు తెలిపారు. శు క్రవారం సాయంత్రం ఎల్లమ్మ నక్క వాగులోకి నీటి విడుదల చేస్తామని హామీ ఇవ్వగా రైతులు ధర్నా విరమించారు. ఈ సందర్భంగా పోతుగల్ గన్నెవారిపల్లె రైతులు మాట్లాడుతూ.. సాగు చేసుకున్న పంట పొలాలకు భూగర్భ జలాలు అట్టడుగుతున్నడంతో బోర్లు ఎండి ఎత్తిపోతున్నాయని అధికారులు స్పందించి ముస్తాబాద్ పెద్ద చెరువు నుండి నక్క వాగులోకి నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతుగల్,గన్నెవారి పల్లె రైతులు,ఇరిగేషన్ అధికారులు ,మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితుడికి 6 నెలల జైలుశిక్ష

**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఫిబ్రవరి 21 :** మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ ఆలయంలో గత ఏడాది అక్టోబర్ 24న జరిగిన దొంగతనం కేసులో పట్టణానికి చెందిన బొల్లవేని మహేష్ ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన మెట్ పల్లి జెయంఎఫ్ సి జడ్జి అరుణ్ కుమార్ నిందితుడైన బొల్లవేని మహేష్ కు 6 నెలల జైలు శిక్ష, 200 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.

# పేదల పెన్నిధి సర్దార్ రవీందర్ సింగ్

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి**
**-బీసీ కుల సంఘాల ఐక్య వేదిక నాయకుల విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** కరీంనగర్ లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పేదలకు పలు పథకాలను అమలు చేసి పేదల పెన్నిధిగా నిలిచారని, ప్రస్తుత మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ బీసీ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ పట్టభద్రుల ఓటర్లను కోరారు. శుక్రవారం రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంతంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క రూపాయికే అంతిమయాత్ర, నల్ల కనెక్షన్, సరస్వతీ ప్రసాదం వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం నిత్యం శ్రమిస్తున్న రవీందర్ సింగ్ ను గెలిపిస్తే పట్టభద్రులందరికి ఒక్క రూపాయికే హెల్త్ ఇన్సురెన్స్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. బ్యాలెట్ పత్రంలోని క్రమ సంఖ్య 11లో ఉన్న సర్దార్ రవీందర్ సింగ్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రీయాశీలక పాత్ర పోషించడంతోపాటు మాజీ మేయర్ గా, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గా రవీందర్ సింగ్ కు పాలనపరమైన అనుభవం ఉందన్నారు. ఎన్నికల్లో రవీందర్ సింగ్ ను గెలిపించాలని రామగుండం నియోజకవర్గంలోని పట్టభద్రులను కోరారు. నియోజకవర్గంలోని బీసీ కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపాలన్నారు. కాగా, కొందరు తమ సొంత ప్రయోజనాల కోసం పాకులాడేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, వీరూ ఏనాడూ కూడ బీసీ వర్గాల ప్రజల కోసం పనిచేసింది లేదన్నారు. తమ విద్య వ్యాపారాలతో కోట్లు గడించిన వీరూ తాము మేధావులమంటూ, బీసీ నినాదాలు చేస్తూ, పట్టభద్రులను మభ్యపెడ్తూ తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో లోపాయికారీగా ఒప్పందాలు చేసుకొని, బీసీ ఓటర్ల మధ్య చీలికలు తీసుకవచ్చి గెలిచేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ఎన్నికల్లో గెలిచి తమ విద్యా వ్యాపారాలను మరింత బలోపేతం చేసుకోని కోట్లు సంపాదించుకోవాలనే ఈ దురాశాపరులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పట్టభద్రులను ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, నాయకులు రాజోజుల శివకుమార్, గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, పూసాల రణధీర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారమే ఇండ్లు నిర్మించుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఫిబ్రవరి 21 :** ప్రభుత్వ నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల యొక్క స్థలాలను సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్ల నిర్మించుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియ ను పూర్తి చేసుకువాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణ మే... కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలని తెలిపారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే



విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘు వరుణ్, డి ఈ హౌసింగ్ ప్రసాద్, ఎమ్మార్వో , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-ఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా**
**-డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు**
**-ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21 : పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్



నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను ఆయా జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఎస్పీ అశోక్ కుమార్, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి ,శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి బీమా అవసరం

**-ఏజీఎం సురేష్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** ప్రతి ఒక్కరికి జీవిత బీమా అవసరమని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం సురేష్ అన్నారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి లోని శ్రీరామ్ కార్యాలయంలో పలువురికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు మనం వాహనాలకు ఇచ్చే విలువ మన ప్రాణాలకు ఇవ్వడం లేదని అన్నారు. ఒక వాహనం షోరూమ్ నుండి బయటికి రావాలంటే దానికి ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని పేర్కొన్నారు. విదేశాల్లో 90% ఇన్సూరెన్స్ చేయించుకుంటారని మన భారతదేశంలో కేవలం 18% మంది మాత్రమే భీమాను చేయించుకుంటున్నారని అన్నారు. బీమా తోనే ప్రతి వ్యక్తికి భద్రత ఉంటుందని అలాగే పొదుపు చేసిన వారమవుతామని అన్నారు. చాలామంది జీవిత బీమాను తేలికగా తీసుకుంటారని ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొంది ఉండాలని అప్పుడే వారి కుటుంబానికి నిశ్చితంగా ఉంటారని పేర్కొన్నారు. ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి వ్యక్తి బీమా కలిగినప్పుడే ఆ కుటుంబానికి భీమ ఆసరాగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వెంకట్, మల్లెత్తుల శ్రీనివాస్, డి ఓ లు రమేష్, శ్రీనివాస్, ఎస్ ఓ లు గుజ్జుల రాజిరెడ్డి, అనిత ,జబ్బార్ ఖాన్,కవిత, శ్రీకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** రామగుండం తహసిల్ కార్యాలయంలో శుక్రవారం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు రామగుండం నియోజక వర్గ పరిధిలో, రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, రామగుండం ఇంచార్జి తహసీల్దార్ ఈశ్వర్, అంతర్గాం ఎంపీడీవో వేణు, రామగుండం డిప్యూటీ తాసిల్దార్ సుదాటి కోటేశ్వరరావు, పాలకుర్తి ఎంపిడిఓ, రామగుండం రెవెన్యూ సిబ్బంది మరియు సంత్ సేవాలాల్ టెంపుల్ కమిటీ మెంబెర్స్, అసోసియేషన్ మెంబెర్స్ బదావత్ సారయ్య నాయక్, శంకర్ నాయక్, జరుపుల సమ్ము నాయక్,బానోత్ సురేష్‌నాయక్,ఇస్లావత్ సారయ్య నాయక్ పాల్గొన్నారు.

## పలు పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** కమాన్ పూర్ మండలంలోని పలు పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.రొంపికుంట గ్రామపంచాయతి పరిధిలోని పేద కుటుంబానికి చెందిన కొయ్యడ ఐలమ్మ ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం తో పాటు 17రకాల నిత్యావసర సరుకులు సుందరం ఫౌండేషన్ ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తన ఫౌండేషన్ ద్వారా కి అందజేసారు, అలాగే కమాన్ పూర్ గ్రామపంచాయతి పరిధిలోని కేశవ నగర్ కి చెందిన జంగపల్లి సావిత్రికి, న్యూ ఎస్సీ కాలనీకి చెందిన తిప్పారపు ప్రభాకర్ లకు కూడా ఒక్కొక్కరికి 25కిలోల బియ్యం సాయంగా అందజేశారు. ఫౌండేషన్ ద్వారా ప్రతీ పేద భాధితుడికి నిస్వార్థమైన మనస్సుతో సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని ఈసందర్భంగా వెంకటస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్ లతో పాటు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-ఓటర్లను ప్రలోభ పెట్టకుండా పకడ్బందీ నిఘా**
**-డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు**
**-ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
**-ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 21 :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసి శిక్షణ అందించామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలప్రక్రియలో 36 మంది మైక్రో అబ్జర్వర్లను, 144 మంది ప్రిసైడింగ్ అధికారులను, 373 మంది పోలింగ్ అధికారులను ఎన్నికల కోసం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 30 లోకేషన్లలో 103 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీరందరికీ శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ స్లిప్పుల ప్రక్రియ పూర్తికావస్తోందని అన్నారు. పోలింగ్ మెటీరియల్ రవాణాకు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అవసరం ఐన వాహనాలు సమాకుర్చుకోవడం జరిగింది అనీ అన్నారు వివిధ జిల్లాల నుండి కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు వచ్చే బ్యాలెట్ బాక్స్ లకు కరీంనగర్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రాల వద్ద ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానాలకు వేరువేరుగా రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. బాలట్ బాక్స్ ల ఓవర్ ఆయిలింగ్ ప్రక్రియ పూర్తి ఐయ్యింది అని తెలిపారు. పొలిటికల్ పార్టీల సమావేశం ఇదివరకే నిర్వహించామని అన్నారు. పోలీస్ శాఖ సమన్వయంతో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాయితీతో ఎల్ఆర్ఎస్ దూకుడు

**-25 శాతం రాయితీ ప్రకటనతో ఊపందుకొనున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఫిబ్రవరి 21 :** మున్సిపాలిటీల, గ్రామ పంచాయతీల పరిధి లో అక్రమ లే అవుట్లలో మిగిలిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లాలో చాలా వరకు ప్లాట్ల క్రయ విక్రయాలకు మార్గం సుగమం కానుంది.స్టాంపు డ్యూటీతో పాటు అవే ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ వర్తింపజేయ నుండడంతో రెండు రకాల ప్రభుత్వంకి ఆదాయం సమకూరనుంది. పైగా ఎల్ ఆర్ ఎస్ లో 25 శాతం రాయితీ ప్రకటించడంతో ఈ ప్రక్రియ మరింత దూకుడు పెంచనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం గత ఏడాది జూన్ లో మూడు మాసాల గడువుతో అర్జీలను పరిష్కరించాలనే గడువు పెట్టింది.ఏడు మాసాల కింద జిల్లాలో ప్రారంభమైన ఈ ప్రక్రియ లో వేగం పెంచేందుకు అదనపు కలెక్టర్లకు బాధ్యత అప్పగించారు.ఎఫ్.టి.ఎల్,బఫర్ జోన్ల పరిధిలో ప్లాట్లు,వెంచర్లు ఉంటే ఎల్-1 దశలోనే తిరస్కరించారు.బఫర్ జోన్లో ఉంటే ఆ పరిధి తొలగించి సర్వే చేయించుకొని కొత్త దరఖాస్తు చేసుకున్నాకే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆమోదముద్ర వేశారు.ఎల్-2 దశలో మున్సిపల్, రెవెన్యూ,నీటిపారుదల అధికారులు ఆమోదించిన అనంతరం అర్హమైన వాటిని గుర్తించి రుసుము ఎంత చెల్లించాలో నోటీసులు ఇచ్చారు. ఆశించిన స్పందన లేక పోవడంతో వార్డు కో అధికారికి బాధ్యతలు అప్పగించారు.అయినా వేల సంఖ్య లో ఉన్న అర్జీదారుల్లో వంద లోపు కూడా ముందుకు రాలేదు.అక్రమలే అవుట్లకు అడ్డుకట్ట వేసేందుకు గత ప్రభుత్వం ఒక సారి రిజిస్ట్రేషన్ చేసుకొని ఉంటేనే అనుమతించాలని ఆదేశించడంతో డి.టి.సి.పి.అనుమతి లేకుండా వెలిసిన ప్లాట్లలో క్రయ విక్రయాలన్నీ ఆగిపోయాయి. దీనికి తోడు గతంలో ఒకే లేఅవుట్ లో 20 శాతం రిజిస్ట్రేషన్ జరిగి మిగితా 80 శాతం ప్లాట్లకు జరగక పోతే అవి పాత లేఅవుట్లయినా రిజిస్ట్రేషన్ నిలిపివేశారు.అప్పటినుంచి ప్లాట్ల క్రయవిక్రయాలు సైతం మందగించాయి.తాజాగా ఈ ప్లాట్లు అన్నింటికీ రిజిస్ట్రేషన్ అనుమతించడం తో వేలాది ప్లాట్ల ద్వారా మార్కెట్ ధరలో ఇచ్చే 7.5 శాతం స్టాంపు డ్యూటీ పేరిట చార్జీలు భారీగా వసూలు కానున్నాయి. క్రమబద్ధీకరణ కింద ఎల్.ఆర్.ఎస్.ఆదాయం సమకూరనుంది .2020 ఆగస్టు నెలలో దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల కు మాత్రమే ప్రస్తుతం ఎల్.ఆర్.ఎస్.వర్తింపజేస్తున్నారు.ఆ సమయంలో ఉన్న మార్కెట్ ధరల కనుగుణంగానే రుసుము వసూలు చేస్తున్నారు.కాని తాజాగా అక్రమ లే అవుట్లలోని ప్లాట్లకు ఎల్.ఆర్.ఎస్.చేస్తే ఏ ధర నిర్ణయిస్తారనేది చూడాల్సిందే. గతంలో అనధికార లే అవుట్ల వారీగా గంప గుత్తగా క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారు.ప్రస్తుతం మరి వాటికే అనుమతిస్తారా ? దరఖాస్తు చేసుకోని లే అవుట్లలో మిగిలిన ప్లాట్లకు సైతం రిజిస్ట్రేషన్ చేస్తారా?అనే దానిపై పూర్తి స్పష్టత రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.ఈ తరుణంలో ప్రభుత్వం మార్చిలోగా ప్లాట్లు క్రమబద్ధీకరించుకుంటే రుసుము లో 25 శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అనూహ్య స్పందన వస్తుందని, ఈ ప్రక్రియ మరింత వేగం పుంజుకోనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**-ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సుల్తానాబాద్ ఫిబ్రవరి 21 :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున యశోద నరహరి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,-కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానాబాద్ పట్టణ పట్టభద్రులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి పట్టభద్రులంతా బ్యాలెట్ పేపర్ లోని రెండోవ సీరియల్ నంబర్ లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పెద్దపల్లి చింతకుంట విజయరమణ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్,సింగిల్ విండో చైర్మన్ సిరిగిరి శ్రీనివాస్, బిరుదు కృష్ణ,ఉట్ల రమా వరప్రసాద్,కిషోర్ మరియు పల్లా మురళి, అల్లేంకి, సత్యనారాయణ, కొమురవెల్లి భాస్కర్, పల్లా సురేష్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ బిజెపి ఎంఎల్సి అభ్యర్థుల వైపే



**-బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 21 :** పట్టభద్రులందరూ బిజెపి పార్టీ ఎంఎల్సీ ఆభ్యర్థుల వైపే ఉన్నారని బిజెపికి పట్టం కడతారని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి అన్నారు, వీర్నపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారంముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజర్ అయ్యి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుద్యోగు లందరికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదని అన్నారు ఎన్నికల ముందు చాలా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు పట్టబద్రులు ఉపాధ్యాయులకు ఏ కష్టం ఎదురైనా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అన్నారు ఉపాధ్యాయులు అందరూ మల్క కొమురయ్య ఓటేసి వేసి గెలిపించాలని అన్నారు పట్టబద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డిని గెలిపించు కోవాలని అన్నారు మూడు స్థానాలను కైవసం చేసుకుంటాం అన్నారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగ రాజు, సీనియర్ నాయకులు బండారి మహేష్,బట్టు పీరయ్య,బానోత్ శ్రీనివాస్ నాయక్,లకావత్ రాజు, ప్రకాష్,రమేష్, బాజిరెడ్డి మడుగుల లక్ష్మీరాజు, భూక్యా దర్సింగ్, తిరుపతి,పోతారం కుమటం రవి నరేష్, బానోత్ రాజు,మామిళ్ళ మోహన్, మల్లయ్య,తిరుపతి, సుమన్, బోడ వెంకటేష్, మానల రజనీకాంత్, జీవన్, అరవింద్, రఘుపతి,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సర్వీసుల మంజూరు వేగవంతం

**-పెద్దపల్లి ఎస్ ఈ కంకటి మాధవ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఫిబ్రవరి 21 :** విద్యుత్ సర్వీసులను సరిత గతిన మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కంకటి మాధవరావు అన్నారు. విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృతపరిచామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకాటి మాధవ రావు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సాంకేతికతను జోడించి, సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై ముద్రిస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి విస్తృతంగా ఈ నంబర్ ను తీసుకువెళ్తున్నామ ని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా,బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందా లని కోరారు. విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి,నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుందని,అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు.